

# ఈద్ కా చాంద్

జ్వాలాముఖి

ఎదురు చూసే బస్సు ఎంతకూ రాకపోవడమే దాని ప్రత్యేకత. సాయంకాలం మసక చీకటి. వర్షాకాలం. వీధీ దీపాలు వెలగక దోబూచులాడుతున్నాయి ఓల్టేజి సమస్య కాబోలు. చినుకులు బాటసారుల్ని బెదిరిస్తున్నాయి. రాని బస్సు కోసం పడిగాపులు గాచే కన్నా, వచ్చిన నడకను సాధనం చేయుడం మంచిదని ముందుకు సాగాను. జన సంచారం పలచపడింది. అంబర్‌పేట వైపు నడుస్తూ రైలు వంతెన కిందికి వచ్చాను. ఎదురుగా తూలుతూ ఒక సైకిలు మనిషి నడుస్తున్నాడు. ఆ మనిషి ఎదురుగా వచ్చిన నీటి మడుగును తప్పించుకోబోయి తూలి నీళ్లల్లో పడ్డాడు. పరుగెత్తికెళ్లి చేయి పట్టి పైకి లేపాను.



సైకిలు తీసి స్టాండు వేశాను. బురద నీటిని దులుపుకుంటూ కుడిచేత్తో 'సలాం' చేశాడు. దగ్గరగా వెళ్లి చూడటం వల్ల అతడిని పోల్చుకోగలిగాను.

"యాదగిరీ! ఏమిటీ ఇదంతా?" అని ప్రశ్నించాను. అతడూ దగ్గరగా వచ్చి పాటించిచూశాడు. ముఖాన్ని ఒకటికి రెండుసార్లు పరికించాడు. ఈలోగా ఎదురుగా వచ్చే నాకు దక్కని బస్సు లైట్ల కాంతి నా ముఖాన పడింది. నన్ను గుర్తుపట్టాడు. బురద గుడ్డలనీ, వెనకా ముందు ఏమైనా కానీ అనుకుని కౌగలించుకున్నాడు. తల నిమిరాడు. చెంపలు తడిమాడు. అ తడిమీన చేతుల్ని ముద్దెట్టుకున్నాడు. అతడి కళ్లల్లో జ్ఞాపకాలు ఎగిసిపడి కాంతిధారలయ్యాయి.

"యాదగిరీ! ఏమిటీ ఇదంతా?" అని నా మొండి ప్రశ్నను మళ్లీ వేశాను. అయినా మాట్లాడలేదు. నాకు తన సైకిలు అప్పజెప్పి తనతో వెంట నడవమన్నాడు. వాన జోరు అందుకుంది. రైలు వంతెన కింద ఆగుదామనుకున్నాను. నా



ఎడమ చేయి లాగి నా గడియారం డయలుకేసి చూసి నడవమని సైగ చేశాడు. నా భుజం మీద కుడిచేయి అన్చి నడుస్తూ నడిపింపసాగాడు. అలా సాగిన వాన నడక తడిసి ముద్దయి దగ్గరలో 'నయాగరా' హోటలు ముందు ఆగింది. అతడి బురద మరకలు కారిపోయాయి. హోటలు ముందు టార్పాలిన్ పందిరి కింద పొయ్యి భట్టీలు, నిప్పురాళ్లు. వేడి సెగల ముందుకు తీసుకెళ్లి నిలుచోబెట్టాడు. రెండు కప్పుల్లో చాయ్ తెప్పించాడు. తాగుతూ పొయ్యి సెగలకు దగ్గరగా నిలుచున్నాం.

తెలిసిన బేరర్‌ను పిలిచాడు. ఏమేమో చెప్పాడు. పార్సిళ్లు కట్టించాడు. బయట బండి మీద అరటిపళ్లు తీసుకున్నాడు. సైకిలు తీసి వెనక ఎక్కమని చెప్పి తాను నడపసాగాడు. నేను నడుపుతానంటే వినలేదు. చేసేది లేక సైకిలు వెనక ఎక్కి కూర్చున్నాను. సైకిలు హాండిల్‌కు హోటల్ పార్సిళ్లు పాలథిన్ బాగుల్లో వేలాడుతున్నాయి. అరటి పళ్లు మరో సంచిలో వేలాడుతున్నాయి. ప్రయాణం సాగింది. నడకలో తూలినా సైకిల్ సవారీ మాత్రం పట్టుగానే సాగింది. వాన ఆగింది. మలకపేట సందులు గొందులు తిరిగి ఒక పెంకుటిల్లు దగ్గర ఆగాడు. సరిగ్గా అప్పుడు వీధి దీపాలు వెలిగాయి. పోయిన కరెంటు వచ్చినందుకు అందరూ 'హమ్మయ్య' అనుకున్నారు వీధిలో.

తలుపు దగ్గరగా వేసి ఉంది. సైకిలు ఎత్తుకుని లోపలికి తీసుకెళ్లి స్టాండు వేశాడు. నన్ను లోనికి రమ్మని తీసుకెళ్లి వసారాలో కుర్చీ మీద కూర్చోబెట్టాడు. తెచ్చిన పార్సిళ్లను టేబుల్ మీద భద్రపరిచాడు. తువ్వాలు ఇచ్చి బాత్‌రూమ్ చూపి శుభ్రం అయి రమ్మని సైగ చేశాడు. బట్టలు విడిపించి లాల్చీ వేసుకోమన్నాడు. తడి బట్టల్ని ఎదురు దండానికి ఆరవేశాడు. తాను వెళ్లి శుభ్రం అయి పైజమా, లాల్చీ వేసుకున్నాడు. మొదలు తల తుడిచి దువ్వెనతో దువ్వి సరిచేశాడు. ఆ తర్వాత అతడు తల తుడుచుకుని దువ్వుకున్నాడు మరోసారి.

దేని కోసమో రంగం సిద్ధమైనట్లు నన్ను పాత్రగా ప్రవేశపెట్టబోతున్నట్లు అతడు ప్రయోక్తగా మారినట్లు పూర్వాపరాలు బోధపడీ బోధపడక జాగృతం చేశాయి నన్ను.

ఎదురుగా తలుపు దగ్గరగా వేసి ఉన్న గది దగ్గరికి వెళ్లి ట్యూబ్‌లైట్ వేశాడు. లోన తలుపు తట్టి, "బేగం! దేఖో కౌన్ ఆయా హై!" అని ధ్వని పెంచాడు.

ఆ మాట అన్నాడో, లేదో భళ్లున తలుపులు తెరుచుకుని వచ్చిన నడీడు ఆడమనిషి నన్ను తేరిపార చూసి, "బెటా! కహాఁ గయా తు?" అంటూ దగ్గరకు తీసుకుని తల నిమురసాగింది. నేను చాలా ఇబ్బంది పడిపోయాను. కూర్చున్న వాడిని లేచి నిలుచున్నాను.

"అబ్ ఆగయా హైనా! బేటా! భూఖ్ సే హైఁ. ఛలో, ఖాయేంగే!" అంటూ యాదగిరి తెల్లని గుడ్డ తెచ్చి కింద కార్పెట్ మీద పరిచాడు. ప్లేట్లు, గ్లాసులు, కూజా నీళ్లు అమర్చాడు. తెచ్చిన పదార్థాల్ని ప్లేట్లలోకి సర్దాడు. అందరం కింద కూర్చున్నాం. అలా అమర్చిన ప్లేటు నొకదాన్ని ఎత్తిపట్టి స్పూనుతో ముక్కులు బొక్కలు లేని 'హలీము' అనబడే గోధుమ చప్పనిపాయసాన్ని తినిపించసాగింది. అది రంజాన్ మాసంలో ప్రత్యేకంగా తయారయ్యే దళసరి గంజి సంగటిలాంటిది.

ఒక వింతలోంచి మరో వింతలోకి నెట్టబడుతున్న నేను ఆత్మీయుని కాదనలేక శ్రుతి వంతులో నేనూ ఒక వింతనవుతూపోయాను.

"అబ్ కా బేటా జవాన్ హోగయా. ఖుద్ ఖాయేగా!" అన్నాడు యాదగిరి.

"మా కో బేటా కభీ జవాన్ దిఖ్తా హై క్యా? ఉన్ కి దుల్హన్ ఆయేతక్ మై ఖిలావూంగీ!" అని మారాము చేసింది.

"బేగం! మై అబ్ కో ఖిలావూంగా, అబ్ బేటా కో ఖిలానా!" అన్నాడు ఆదుర్దాతో,

నేను పరిస్థితి గమనించాను. నా పాత్రకు ప్రామ్టింగ్ అవసరం తీరిందనుకున్నాను. సమయస్ఫూర్తిని ప్రదర్శించసాగాను.

"అమ్మీ జాన్! ఆప్ కో మై ఖిలావూంగా!" అంటూ నేను స్పూనుతో ఆమెకు మరో ప్లేటు పదార్థాన్ని తినిపించ ప్రయత్నం చేశాను.

"దేఖో ... దేఖో! మేరా బేటా ముఝ్కు కో ఖానా ఖిలారహా హైఁ. కిత్నా బడా హోగయా హైఁ! అమ్మీ జాన్ పర్ కిత్నా మొహబ్బత్ హైఁ!" అంటూ తల నిమిరి మెటికలు విరిచింది. నేను ఆలస్యం చేయక స్పూన్‌తో ఆమెకు హలీము తినిపించసాగాను. అలా ఆమె తింటేనే నేనూ తింటానన్నట్లు చేతులూ మూతులూ తిప్పసాగాను. అలా మాటల మధ్య ఆమెకు హలీము ముక్కలు లేని బిర్యానీ, ఆ తర్వాత అరటిపళ్లు తినిపించేశాను వేగంగా. నేనూ నా తిండి పూర్తి చేశాను. యాదగిరి ఏడుస్తున్నాడో, తింటున్నాడో నీడలో కనిపించలేదు. పచార్లు చేస్తూ తినసాగాడు. అలా భోజనాలు వింతగానే ముగిశాయి. పక్కనే చెట్ల దగ్గర చేతులు కడుక్కున్నాం. వెంటనే ప్లేట్లన్నీ తీసుకెళ్లి చెట్ల దగ్గర పడేశాడు. సమయం చూసుకుని కొన్ని సన్నని మాత్రలు నా చేతుల్లో వేసి మంచినీళ్ల గ్లాసు అందించాడు. సైగ చేశాడు.

"అమ్మీ జాన్ పానీ నహీఁ పీతే?" అని ప్రశ్న వేస్తూ మాత్రల అరచేతిని తెరిచి మంచి నీళ్ల గ్లాసు అందించాను.

"మేరా బేటా హోషియార్ హోగయా!" అంటూ యాదగిరి వైపు రుసరుస చూసి మాత్రల్ని నోట్లో వేసుకుని మంచినీళ్ల గ్లాసు తీసుకుని తాగేసింది. యాదగిరి ప్లేట్లను కడిగేశాడు. దస్తర్ ఖాన్ గుడ్డను దులిపి బకెట్‌లో ముంచి పిండి ఆరేశాడు. ఆమె అటూ ఇటూ తిరుగుతూ ఉంది. ఆవలింతలు వస్తున్నాయి. "బేగం! అబ్ ఆప్ ఆరామ్ కరో!" 'సహర్' కేలియే సుబాహ్ ఉఠ్నా హైఁ" అంటూ ఆమెను గదివైపు నడిపించే ప్రయత్నం చేశాడు.

'సహర్ మే మై బైటా కో ఖిచ్డీ ఖిలావూంగీ!' అంటూ ఆవులింతలు తీస్తూ గది వైపున నడిచింది. మళ్లీ వెనక్కి తిరిగి వచ్చి తల నిమిరి మెటికలు విరిచింది. యాదగిరి చేయి పట్టుకుని గదిలోకి నడిపిస్తే వెళ్లి లోపల పడకమీద మేను వాల్చింది. సన్నగా టేబుల్ ర్యాలీస్ ఫాన్ మోగుతుంటే యాదగిరి ఆమె తల నిమురుతూ నిద్రపుచ్చసాగాడు.

నేను ఆ ఇల్లు చూశాను. ముఖద్వారం దాటి లోనికి నడవగానే చుట్టూ పూలచెట్లు. జామ, దానిమ్మ, బాదాము చెట్లు గుబురుగా ఉన్నాయి. ఎదురుగా వసారా, కుడి ఎడమలుగా గదులు. ఎదురుగా ఆమె వెళ్లి పడుకున్న గది. ఎలాంటి యాదగిరి ఎలా అయిపోయాడు? ముప్ఫయ్ సంవత్సరాల నాటి మాట. నాకప్పుడు పద్దెనిమిది సంవత్సరాలు. యాదగిరికి ముప్ఫయ్ సంవత్సరాలు. నా తొలి ఉద్యోగం సెంట్రల్ స్టోర్స్ పర్చేజ్ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా చేరాను. అతడప్పుడు నా పై క్లర్క్. తెల్ల కాగితం మీద రూళ్లెలా గీయాలో దగ్గర నుంచి డ్రాఫ్ట్ నోటింగ్ ఎలా రాయాలో దాకా నేర్పాడు. కోపిష్టి సూపరింటెండెంట్ చీవాట్లు పడకుండా నన్ను సరిచేసేవాడు. మృదుభాషి. ప్రేమ మనిషి. చక్కని కంఠం. పాట అందుకుంటే మధురం.

"యాదగిరీ? ఏమిటీ ఇదంతా?" అని తానే మెల్లగా ప్రశ్నిస్తూ నన్ను కార్పెట్ మీదికి లాగి కూర్చోబెట్టి దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. చేతుల్లోకి చేతులు తీసుకుని నిమురుతూ మాట్లాడసాగాడు.

"రాఘవా! ఎన్నాళ్లయింది కలసి! ఇంత అన్యాయమా?" అన్నాడు యాదగిరి.

"మన ఆఫీసు మూడు ముక్కలై వేర్వేరు ఆఫీసుల్లో కలిసిందని విన్నాను. ఒకటి రెండుసార్లు ఆఫీసుకు వస్తే అక్కడ మరో ఆఫీసు. ఆ మనుషులే కనిపించలేదు!"

"దిల్ హైఁ తో దునియా హైఁ!" అన్నాడు నిష్ఠూరంగా.

"అవును, తప్పు నాది. ఉద్యోగాలు మారడాలు, ఉద్యమాల్లో చేరడాలూ ..."

"అవునవును. అంతా తెలుసు. కవిత్వాలు, కైఫియతులు, మీటింగులు, ప్రసంగాలూ ... రాజకీయాలూ, ఇంక్విలాబ్ జిందాబాద్‌లూ ... పత్రికల్లో చదివాను!"

"భూమ్మీద పుట్టినందుకు, ఇంత జ్ఞానం ఇచ్చినందుకూ భూమి రుణం తీర్చుకోవాలి కదా! రక్తమాంసాలిచ్చిన భూమికి రక్తమాంసాలీయాలి! అప్పుడే జన్మ సార్థకం అవుతుంది!"

"ఫిలాసఫీ మాట్లాడుతున్నావు."

"జీవితమే ఫిలాసఫీ. దునియా శేష ప్రశ్న."

"అది సరే కానీ, బేగం సాబ్‌ని గుర్తుపట్టినవా?"

"లేదు, గుర్తుకు రావడంలేదు."

"మన ఆఫీసులో అకౌంట్ సెక్షన్‌లో ఉండేది ఇష్రత్ ఫాతిమా. అదిగో, ఆమెనే గీమె."

"అవును. అనార్కలీ అనేవాడివి. ఆమె నవ్వుకు ఆఫీసంతా వెలిగిపోయేది. మల్లెతీగ మొద్దు మాను అయింది. సంగతి వివరంగా చెప్పు!"

"రాఘవా! అప్పుడు నీవు చిన్న పోరడివి. మీసాలు కూడా సరిగా రాలేదు."

"అవును, అప్పుడు పద్దెనిమిదేళ్లు."

"అప్పుడు నాకు ముప్ఫయ్ అనుకుంటా. ఫాతిమాకూ అంతే. ఏడాది కొలువు తర్వాత నీవు మిలట్రీలో పంతులు ఉద్యోగానికి పోయినవ్. అప్పుడు నడిచింది కథ."

"నీవప్పుడు మదనమోహనుడివి. పాటల రాజవి. నీ గొంతులో సమ్మోహన శక్తి ఉంది. లంచవర్లో నీతో అందరూ పాటలు పాడించుకునేవారు. సినిమా పాటలైనా, సైగల్ పాటలైనా గుండెలోంచి వచ్చేది ఆర్తి. నీవు పాడుతుంటే బొమ్మ కట్టేది. నా కింకా నీవు పాడిన పాట గుర్తు

"జిందగీభర్ నహీఁ భూలేంగే వహ్ఁ బర్సాత్ కి రాత్


"ఏక్ అంజానె హసీనాఁ సే వహ్ఁ ములాఖత్ కి రాత్!

"వాన పడితే జ్ఞాపకం వస్తుంది. ఈ పాట జ్ఞాపకం రాగానే నీ రూపు కదలాడుతుంది. ఎట్లాంటి మనిషివి ఎట్లా అయిపోయావు? ఎంతలో ఎంత మార్పు? మనిషిని గుర్తుబట్టకుండా రూపురేఖలు మారిపోయాయి."

"ఇది కడుపు కోత. బతుకు బాధ. శాంతి లేదు. సౌఖ్యం లేదు. కునుకు లేదు. నిశ్చింత లేదు. మనసు కుంపటి. మనసు కుదుటపడింది బతుకెట్ల బాగుంటది?"

"ఏమైందసలు? ఈ దుఃఖానికి మూల కారణం?"

"నీవు వెళ్లిపోయాక నన్ను అకౌంట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. కారణం నేనా పరీక్షలో పాసయ్యాను. అప్పుడు ఫాతిమా పరిచయమయింది. ఎవరూ లేనప్పుడు నాతో గజల్లు పాడించుకునేది. అలా ఒకరి కొకరం దగ్గరయ్యాం. మా ఇంటికీ వచ్చేది. మా



అమ్మ ముందు తన గోడు చెప్పుకునేది. తండ్రి సిగరెట్లు తాగి తాగి కాన్సరు వచ్చి పోయాడు. ఈ పిల్లను చదివించడానికి తల్లి మళ్లీ పెళ్లికి ఒప్పుకుంది. వాడు బట్టేబాజ అనే తేలాడు. నవాబ్ అని చెప్పి మోసం చేశాడు. తాగుబోతు. జూదరి. చేసేది లేక మధ్యలో చదువు ఆపేసి ఉద్యోగంలో చేరింది. వచ్చిన జీతం అంతా కాజేసేవాడు. కాన్పులో సంధికొట్టి తల్లి చనిపోయింది.

"షేక్‌కు అమ్మివేయాలని చూశాడు తండ్రి కాని తండ్రి. అర్ధరాత్రి పరుగెత్తుకుని మా ఇంటికి వచ్చేసింది. మర్నాడు నన్ను పెళ్లి చేసుకుంటానంది. అమ్మ సంతోషానికి హద్దు లేదు. రెండు మతాలవారి పెళ్లెట్లా అని భయం వేసింది. ఆర్య సమాజం వారినడిగితే అమ్మాయి మతం మార్చుకుని హిందూ పేరు పెట్టుకుని 'శుద్ధి' చేస్కుంటేనే పెళ్లి సాధ్యమన్నారు. ఇదెక్కడి న్యాయం అన్నది అమ్మ. మతానికీ, పెళ్లికీ ముడిపెట్టడం ఎవరికీ నచ్చలేదు. ఫాతిమా మతం మారడానికి ఒప్పుకున్నది కూడా. ఎదుటివారి బలహీనతను భాగ్యంగా మార్చుకోవడం ధర్మం కాదన్నది మా అమ్మ. డాక్టర్ రాజబహదూర్ గౌడ్ దగ్గరకెళ్తే భయపడవద్దని నెలరోజులు దాచేసి, ఉద్యోగానికి సెలవు పెట్టమన్నాడు. నెల రోజుల నోటీసు తర్వాత మాకు రిజిస్టరు మారేజ్ అయింది. ఆ తండ్రి కాని తండ్రి నానా హంగామా చేశాడు. పోలీసు కేసు చేశాడు. మా పెళ్లి సంగతి బయటపడ్డాక చేసేది లేక అప్పటికి ఊరుకున్నాడు. గూండాలతో వెంటపడి వేధించేవాడు. మేము ఇళ్లు మారుతూపోయాం. ఇంతలో మాకో పిల్లవాడు కలిగాడు. 'బాబా' అని పేరు పెట్టి పేరు వల్ల వచ్చే మతం ముద్రను తొలగించేసింది అమ్మ. మాకు అద్దె కొంప దొరకడమే కష్టమైంది. గవర్నమెంటు క్వార్టరు దొరకలేదు. జవాద్ రజ్వీ అనే కామ్రేడ్ ఇంట్లో ఇప్పుడు ఉంటున్నాం. మనుమడని తృప్తిగా చూసి కాలం చేసింది అమ్మ. ఆ తండ్రికాని తండ్రి వేధింపులు, వెంటబడటాలూ తగ్గలేదు. కొందరు కామ్రేడ్లు వెళ్లి వాడికి దేహశుద్ధి చేసినా వాడు తగ్గినట్లే తగ్గి మళ్లీ విజృంభించేవాడు. ఎవరైనా మాకు ఎంతకాలమని కాపలా ఉంటారు?" "ప్రేమ హృదయ దౌర్బల్యం కాదు, అది కూడా హక్కుల పోరాటమే. బలిపీఠం కాదు!"

"మా సంగతి అంతే అయింది. ఈ ఇంటికి రాకముందు ఎక్కడికి పోయినా మీరు హిందువులా, ముస్లిములా? అనే ప్రశ్నే ఎదురయ్యేది. తప్పించుకు తిరిగాం. పిల్లవాడు పెద్దవాడయ్యాడు. చదువులోనూ, ఆటల్లోనూ ఫస్టుగా ఉండేవాడు. పాతబస్తీ మతోన్మాదాల నిలయమని కొత్త బస్తీకి వలసపోయాం. ముషీరాబాద్‌లో కామ్రేడ్లు చూపితే ఒక బెస్త వారింట్లో అద్దెకుండసాగాం. అక్కడ క్రమంగా మసీదులు, ఆలయాలు ఎదురెదురుగా వెలిశాయి. ఒకనాడు కొందరు వచ్చి మా బాబుకు 'సున్తీ' చేయించమని, లేకపోతే బాగుండదని హెచ్చరించి పోయారు. కొంతకాలానికి మరికొందరు వచ్చి పిల్లవాడికి 'ఒడుగు' చేసి జంధ్యం వేయకపోతే ఖబడ్దార్ అని వార్నింగ్ ఇచ్చి వెళ్లారు. మతాలు పిచ్చివాళ్ల పీఠాలుగా మారాయి. రావణకాష్ఠాలు రాజుకోసాగాయి.

"సికిందరాబాదుకు ఇల్లు మారుద్దామనుకుంటూండగానే గణపతులు గల్లీ గల్లీ ఓట్ల కబ్జాలుగా వెలిశాయి. ఇంటివారు, మేము బాగానే ఉన్నాం.

"ముషీరాబాదులో చేపల అంగడి ఉంది. చేపలు పట్టి తెచ్చేవారు ఒక మతంవారైతే, అమ్మి అంగడి లాభాలు గడించేవారు మరో మతంవారు. అంగడి కబ్జా గురించి మతాలు రంగంలోకి దిగాయి. ఆ పక్కనే ఉన్న ఒక నవాబు ఇల్లు చాలా కాలంగా ఖాళీగా ఉండటం వల్ల, వారు పాకిస్తాన్ వెళ్లడంవల్ల అది క్రమంగా నేలమట్టమై రెండు మూడు వేల గజాల ఖాళీ స్థలం పిల్లల ఆటస్థలంగా మారింది. ఈసారి అక్కడ గణపతి పందిరి వేశారు. దాన్ని శాశ్వత దేవాలయంగా మార్చి, చుట్టూ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టాలని రియల్ ఎస్టేట్ వాళ్లు, బిల్డర్లు కలిసి పథకం వేశారు. వేల గజాల స్థలం కోట్ల ఆస్తిగా మారిపోతోంది. కేసులు బుట్టదాఖలాలయ్యాయి. వక్ఫ్ వాళ్లు మాకు కావాలన్నారు. ఉత్సవ కమిటీ వారు స్థలం మాదే అన్నారు. ఈ తగాదాల్లో పిల్లల ఆటస్థలం ఖాతరు కాకుండా పోయింది. అలా వెలసిన గణపతి పందిరిలో నేరుగా కరెంటు లైన్ మీంచి కరెంటు తీసుకోవడం వల్ల గాలికి నిప్పు రవ్వలు రాలి పందిరి అంటుకుంది. ప్రభుత్వం మారాలనేవారు రంగంలోకి వచ్చారు మరోవైపు. చూస్తూండగానే మత కల్లోలాలు వీధి ముచ్చటగా, ఆకతాయిగాళ్ల ఆటవిడుపుగా ప్రజ్వరిల్లాయి.


"రమీజాబీ కేసప్పుడు హిందూ ముస్లిములు కలిసి పోరాడి రాత్రి పూట పోలీసులు ఆడవారిని అరెస్టు చేయరాదనే ప్రభుత్వ ఉత్తర్వు పొందారు. ఆ హిందూ ముస్లిములే రానురానూ ఒకరికొకరు శత్రువులై 'పగ'లు తీర్చుకోవడానికి కత్తులు నూరారు.

"గణపతి పందిరిని ఎవరో కాల్చారు అనేది క్షణంలో పుకారు బయలుదేరింది. వాస్తవాన్ని ఎవరూ చూడలేదు. వీధులు తగలబడ్డాయి. కుత్తుకుల తెగాయి. కత్తిపోడుపులు మామూలు విషయాలయ్యాయి.

"ఆ సాయంత్రం ఈ విషయం తెలియగానే మేము పరుగున ఇంటికి వచ్చాం. పిల్లవాడు రోజూ స్కూల్లో కొంతసేపు టేబుల్ టెన్నిస్ ఆడి ట్యూషన్‌కు పోయి ఇంటికి ఆరేడు గంటలకల్లా వచ్చేవాడు. సరిగ్గా ఆ సమయానికే కర్ఫ్యూ పెట్టడం జరిగింది. అయినా నేను పోలీసుల్ని బతిమిలాడుతూ తెలిసిన చోటల్లా వెతికాను. కర్ఫ్యూ రోజుల తరబడిసాగింది. పిల్లావాడు ఇంటికి రాలేదు. వెదికి వెదికి నేను అలిస్తే, ఏడ్చి ఏడ్చి తాను పిచ్చిదయింది. మనుషుల్ని గుర్తుపట్టే జ్ఞానమే లేకుండా పోయింది. ఎవరు వచ్చినా కొడుకని దగరకి తీస్తుంది. అలా మరొకడు కొడుకుగా రాకుంటే ఆ రోజు ఉపాసం. ఇలా ప్రతి సాయంత్రం ఒక కొడుకును తెస్తున్నాను. రోజుకో కొడుకు వస్తున్నాడు. ఈ రోజు నీవు పుణ్యం కట్టుకున్నావు బిడ్డా! అంటూ పాదాలమీద పడి కుమిలి కుమిలి చప్పుడు కాకుండా, భార్య వినకుండా ఏడవసాగాడు.

"తప్పు, యాదగిరీ! తప్పు!" అంటూ లేవనెత్తాను. గుండెకు హత్తుకున్నాను.

. దుఃఖానికి భాష చాలదు. ఓదార్పుకు మాటలు లేవు. తోటివారి దుఃఖాన్ని అక్కున చేర్చుకోవడమే సంస్కారం. అలా యాదగిరిని హత్తుకుని కన్నీళ్లు తుడిచాను. మంచినీళ్లు తెచ్చి తాగించాను. ప్రశ్నిస్తూ ఏడ్చాడు. తాను చేసిన పాపం ఏమిటని ప్రశ్నించాడు. భూమిని చరచి న్యాయం కోరాడు. పైకి చూసి దేవుని తిరస్కరించాడు.



దిక్కుల్ని తడిమి తల్లడిల్లాడు. మళ్లీ గ్లాసు నీళ్లు తెచ్చి ముఖం కడిగి కొంచెం తాగించాను. ఏదో ఆవేశం త్వరగా కడుపులో దేవినట్లయి మళ్లీ దుఃఖం పొరల్ని విప్పసాగాడు.

"మా నాయన సంస్థాన్ నారాయణపురంలో గుడి పూజారి. గుడికింది పొలమంతా దొర కబ్జాలోనే ఉంది. గుళ్లో పూజ తర్వాత వచ్చినవాళ్ల కింత చదువు నేర్పేవాడు. ఆ రోజుల్లో 'సంగపోళ్లు' రాత్రిపూట వస్తే ఆకలిగొన్న వారికి దేవుని ప్రసాదం మిగిలింది పెట్టేవాడు. ఒకోసారి అమ్మ రాత్రి వండిపెట్టేది. ఈ విషయం దొరోడికి తెలిసింది. గఢీకి పిలిపించాడు. సంజాయిషీ అడగకుండానే డొక్కలో తన్నాడు. అంతే! అక్కడే నెత్తురు కక్కి చచ్చాడు. పొట్టతో ఉన్న అమ్మ రాత్రికి రాత్రి ఊళ్లో వాళ్ల సాయంతో నాయనకు చితి పేర్చి తాను బస్తీ చేరింది. చాలా రోజులు జియ్యర్ గూడెంతో ఉన్నాం. వంటలూ వార్పులూ చాకిరి చేసి నన్ను కని, పెంచి పెద్దవాణ్ణి చేసింది. నాలుగక్షరాలు వచ్చాయి. కొలువు దొరికింది. ఈ దేశం మా నాయననూ బలి తీసుకుంది. నా కొడుకునూ బలి తీసుకుంది. మా అమ్మ మాణిక్యమ్మ వరాల తల్లి ... దయగల దేశమాత .... ఏ పట్టింపులూ లేవు. ఎంతో లోకజ్ఞానం .... ఈ ప్రేమపక్షుల్ని గూటిలో సాకింది. మనుమడి ముద్దూ ముచ్చటా చూసి తృప్తిగా వెళ్లిపోయింది.

"మేము ఎవరి జోలికీ పోలేదు. భయంలో పుట్టి భయంలో పెరిగాం. భయం తప్ప బతుకు తెలియదు. ప్రేమ జీవులకు బతుకే హక్కులేదా?"

"ఎందుకు లేదు, యాదగిరీ? ప్రేమ ఒక సంస్కారం. దాన్ని గుర్తించే విధంగా నాగరికత పెరగలేదు. ప్రేమను గౌరవించే సమాజం కోసం పోరాడాలి. నీకు తాగుడు, నీ భార్యకు నిద్రమాత్రలు పరిష్కారాలు కావు. మనకు తెలిసిన మంచిని ముందుతరాల మంచి సమాజం కోసం ప్రచారం చేయాలి. మంచి మనుషుల్ని కూడగట్టాలి. దుర్మార్గుల్ని అరికట్టాలి.

"అన్ని విధాలా దెబ్బతిన్నవాణ్ణి నేనేమి చేయగలను?"

"యాదగిరి! జీవితం శాపగ్రస్తం కాదు. అలాగే వరప్రసాదమూ కాదు. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితిలోకి పోయే పోరాట ప్రక్రియ జీవితం. చెడును ఎదుర్కోందే మంచిని కాపాడలేం. మా ప్రేమల ప్రపంచం. దానికి తగిన ఉన్నత సమాజంలోనే అది బతకగలదు. మల్లె మొలక వేయగానే సరిపోదు. దానికి పాదులు తీయాలి, నీరుపోయాలి, పందిరి వేయాలి. గొడ్లు తొక్కి పాడుచేయకుండా కాపలా కాయాలి. ప్రేమ ఇద్దరి మధ్య ఉండే ఆకర్షణ కాదు, భావసామ్యాల సంస్కారం. ఇద్దరి మధ్య ఉండే ఈ సంస్కారం సంఘంలోకి వ్యాపిస్తే సంఘం పునాదులు కదులుతాయని స్వార్థపరులు కుట్రలు పన్నుతున్నారు. వారు సమాజం మీద పట్టు సాధించారు. ఉత్పత్తి సాధనాల్ని వశం చేసుకుని మానవ విలువల్ని శాసిస్తున్నారు. ఇప్పుడు బలపడాల్సింది ప్రజాస్వామ్యం. అది బలపడితే ఆదర్శాలకు గౌరవం లభిస్తుంది. దుర్మార్గుల పట్టులోంచి సమాజం బయటపడుతుంది. కష్టజీవుల్ని, ప్రేమ పిపాసువుల్నీ ఖాతరు చేయని సమాజం వల్లకాడు! దెబ్బతిన్నవారే దెబ్బల గురించి ... ముఖ్యంగా ఎదురు దెబ్బల గురించి హెచ్చరిక చేయగలరు!"

"పిల్లవాణ్ణి వెదకడంలోనే నా శక్తియుక్తులు సన్నగిల్లాయి."

"ఉంటే ఈపాటికి తెలిసేది. మంచీ చెడూ విచక్షణ గల నీవు, నీకు జరిగిన అన్యాయం గురించి అందరికీ చెప్పాలి!"

"నేనేం చేయగలను?"

"నీవు చాలా చేయగలవు. మొదట ఫాతిమాకు, నీకు ఊరట కలగల. అందుకో ఉపాయం ఉంది. రోజుకో కొడుకుని వెదకి అబద్ధాలతో, భ్రమలతో, వ్యసనాలతో ... నిద్రమాత్రలతో నిజాన్ని చంపేబదులు నిజాన్ని వెలికితీయాలి. ఇలాగే మతకల్లోలాల్లో తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఏ దిక్కూ లేని పిల్లలు అనాథాశ్రమాల్లో ఉన్నారు. వాళ్లలో ఒకరిని తెచ్చి పెంచుకో!


## జిల్లా షెడ్యూల్డు కులాల సేవాసహకార సంఘం నిజామాబాద్



గౌ. శ్రీ నారా చంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

జిల్లాలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న షెడ్యూల్డు కులాల వారిని వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి పరచుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల షెడ్యూల్డు కులాల అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకొని వినూత్నంగా ప్రవేశపెట్టిన ముందడుగు అనే బృహత్తర కార్యక్రమంలో భాగంగా 6,502 లబ్ధిదారులను గుర్తించి వారికి రూ. 644.310 లక్షలు ఋణమును కల్పించుట ధ్యేయంగా 1999-2000 వార్షిక ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఇట్టి ఋణములను రాష్ట్ర ముఖ్యమంత్రి బ్యాంకుల ద్వారా మరియు బ్యాంకు ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందచేయుటకు నిర్ణయించడమైనది. పై లక్ష్యము సాధించే దిశలో మే నెలమాసాంతం వరకు 1,850 లబ్ధిదారులకు రూ. 211.00 లక్షలు ఖర్చు చేయడమైనది.

"ముందడుగు" కార్యక్రమంలో భాగంగా భూమి కొనుగోలు పథకం ద్వారా ఇది వరకు ఉన్న యూనిట్ విలువ రూ. 30,000/-ల నుండి రూ. 40,000/- వరకు పెంచి జిల్లాలో 500 ఎకరాలను కొనుగోలు చేసి రూ. 160.00 లక్షలు ఖర్చు పెట్టుటకు నిర్ణయించి ఆ దిశలో కార్యక్రమాలను చురుకుగా అమలు జరుపుచున్నది. ఇంతకు ముందే కొనిన భూములు ప్రభుత్వం కేటాయించిన భూములు మరియు నిరుపయోగంగా ఉన్న 2,500 ఎకరాల భూములను అభివృద్ధి పరచుటకు నిర్ణయించి ఆ దిశలో ఇప్పటికే 850 ఎకరాల భూమిని అభివృద్ధి చేయడం జరిగింది.

ఈ వార్షిక సంవత్సరంలో జూలై మాసాంతంలోగా షెడ్యూల్డు కులాలలో ఉండే వృత్తి పని చేసుకొనే వారికి కావలసిన పరికరాలను అందించుటకు నిర్ణయించి జిల్లాలో 603 లబ్ధిదారులను గుర్తించి రూ. 30.15 లక్షలు బ్యాంకుతో ప్రమేయం లేకుండా ఖర్చు పెట్టుటకు నిర్ణయించడమైనది. అలాగే రిక్షాలను కిరాయికి తీసుకొని జీవనం చేస్తున్న షెడ్యూల్డు కులాల వారికి స్వంత రిక్షాలను ఇప్పించే[illegible] నిర్ణయించి 260 లబ్ధిదారులకు రూ. 15.60 లక్షలు బ్యా[illegible]తో ప్రమేయం లేకుండా నేరుగా ఋణ సహాయం అందచేయబడును.

నిజామాబాద్ జిల్లాలో ఉన్న జోగిని వ్యవస్థను పూర్తిగా నిర్మూలించుటకు తగిన ఆర్థిక సహాయాన్ని అందించే ప్రయత్నంలో జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం ఇప్పటికే దాదాపు వివిధ కార్యక్రమాల ద్వారా 5 కోట్ల రూపాయలు వెచ్చించి ఎంతో ముందంజలో ఉంది. 1999-2000 సంవత్సరానికి 700 లబ్ధిదారులకు రూ. 115.00 లక్షలు ఖర్చు పెట్టుటకు కూడా ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఇంకా చిన్న తరహా నీటి పారుదల, పండ్ల తోటల పెంపకం, పాడి పరిశ్రమ వృత్తి విద్యా కోర్సులు, విముక్తి పొందిన సఫాయి కర్మచారుల పునరావాస కార్యక్రమాలు మొదలగు వివిధ కార్యక్రమాల ద్వారా జిల్లాలోని షెడ్యూల్డు కులముల వారికి ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి నొంది సమాజంలో ముందడుగు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయానికి, జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం కృషికి, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికల సహకారంతో విజయవంతం చేయగలమని విశ్వసిస్తున్నాము.

**ఆర్.ఎం. గోనెల,** ఐ.ఏ.ఎస్.
జిల్లా కలెక్టర్/ చైర్మన్
జిల్లా షె.కు.సే.స. సంఘం
లిమిటెడ్, నిజామాబాద్

**పి. చిన్నతాతయ్య**
కార్యనిర్వాహక సంచాలకులు
జిల్లా షె.కు.సే.స. సంఘం
లిమిటెడ్, నిజామాబాద్

కొంత మీకు ఊరట కలుగుతుంది. ఫాతిమా మతి కూడా స్థిమితపడుతుంది. అందుకు నేను సాయపడతాను. ఇద్దరం కలిసి నీ కొడుకును పోలిన పిల్లవాణ్ణి వెదుకుదాం. దానితోనే సరిపోదు. ఆ పిల్లవాడూ తిరిగి ఏ మతకల్లోలాల్లోనో తప్పిపోవచ్చు. ఈ భీతావహ దైనందిన జీవితంలో పెద్దవాళ్లకే రక్షణ లేనప్పుడు చిన్నవాళ్లకు, ఆడవాళ్లకు రక్షణ ఎక్కడ? అందువల్ల మత కల్లోలాలు రాజుకోకుండా బస్తీ బస్తీ తిరిగి మతాన్ని, రాజకయాన్ని వేరుచేసే ఉద్యమాన్ని చేపడదాం. కష్టజీవులు చేసే ఉద్యమాల్లో పాల్గొందాం. అలా చేస్తే మన జీవితపు వెలితీ తొలుగుతుంది. మన ఆదర్శాలకు ఒక దైనందిన కార్యక్రమం దొరుకుతుంది. మన సంస్కారానికి గమ్యం లభిస్తుంది. ఆలోచించు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యానికి పర్యాయ పదం కాకుండా ఉండాలంటే సంస్కారులంతా, కష్టజీవులంతా మనుగడ పోరాటం చేయాలి. ఇది ప్రజాస్వామిక యుగధర్మం. దేశదేశాల కష్టజీవులు ఉన్నత సమాజం కోసం విముక్తి పోరాటం చేస్తున్నారు. అందులో మనం భాగం కావాలి. మానవాళి సుఖంతోనే మన సుఖం ఉంది. యుద్ధాల మధ్య, కల్లోలాల మధ్య మానవత్వం అభివృద్ధి చెందదు. స్వార్థం ఇచ్చేది తాత్కాలిక విజయమే! సమష్టి కోసం చేసే త్యాగం ఇచ్చేది శాశ్వత తృప్తి సంఘ విముక్తి!

అభిప్రాయాలున్నవారు ఎవరికి వారేగా ఉంటే ఇంకా ఇంకా క్రూరమైన చెప్పలేని పరిస్థితులు వస్తాయి. చదివే చదువుకు బతికే బతుక్కూ పొంతన ఉండదు. అన్నీ అమ్మకాలే. అన్నీ కొనుగోళ్లే. మనిషి సరుకు. మమత సరుకు బతుకు అంగడి. పుట్టుక, చావు ఈ సమాజంలో ఆర్థిక సంక్షోభం పెరిగిన కొద్ది వర్గ వైరుధ్యాలు బద్దలవుతాయి. దోచేవాడూ, మోసం చేసేవాడు, అణచివేసేవాడు మనకు శత్రువుగా కనిపించడు. వాడు సృష్టించిన మతం, కులం చీలికలు ఆ కారణంగా జరిగే కృతకమైన సామాజిక శక్తుల పాక్షిక విభజనలు రాజకీయ పోలరైజేషన్లకు దారితీస్తాయి.

సమాజంలో అంతర్యుద్ధం అరాచకం అణచివేత రోజువారి రాజకీయాలవుతాయి. బాల్యం దిక్కు లేకుండా పోతుంది. యవ్వనం ఆవేశంలో కాలిపోతుంది. వృద్ధాప్యం దుఃఖంలో అనాథ శవంలా మిగిలిపోతుంది. నీవు పోతే ఫాతిమా గతేమిటి? ఎప్పుడైనా ఆలోచించావా? ఆమె నెవరు చూస్తారు? తనమీద తనకే స్పృహ లేదు. కల్తీ సారా తాగి తాగి లివర్ చిల్లులు పడి అకాల మరణంపాలు కావా? ఆమెను స్పృహలోకి తేవాలంటే అనాథ బాలుడిని పెంచుకో! నేను, నీవూ కలిసి వెదుకదాం!"

"మంచి మాట. మళ్లీ మాయం కాకు. వచ్చి కలువు. నీ పత్తా రాయి. నేను వచ్చి కలుస్తాను."

"నాలాంటివాళ్లకు పత్తా ఇదని చెప్పలేను. నేనే వచ్చి తరచు కలుస్తాను. నీ సమస్యకు దారి చూపుతా. మీరు లోకం విముక్తిదారిలోకి నడవండి!"

"గింత బుద్ధి, ఆలోచన ఎక్కడ నుంచి వచ్చింది?"

"నేను నా తల్లిదండ్రులకు, భార్యాబిడ్డలకే పరిమితం కాలేదు. అలాంటివారు బయట దీనంగా, హీనంగా ఉన్నారు. వారిని చూశాక అన్నం సహించదు. నిద్రపట్టదు. భూమి రుణం తీర్చుకోవడానికి సమాజ బాధ్యత నెరవేర్చడానికి ఉద్యమిస్తున్నా. నీలాంటి మిత్రుల్ని సంపాదిస్తున్నా. సంఘాలు కట్టిస్తున్నా. దుర్మార్గుల చేతిలోంచి సమాజాన్ని విముక్తి చేయడానికి 'దీర్ఘకాల యుద్ధం' ప్రకటిస్తున్నా. ఇది ఒకనాటి అద్భుతం కాదు. ఇది బీభత్సం కాదు. ఇది దయాభిక్ష కాదు. ఇది బాధపడే వాళ్లను ఏకం చేసే సంస్కార ప్రక్రియ. చైతన్య యాత్ర!"

"అయితే నీవు ..."

"నేను ఎవరినైతే ఏమి? నీకు అన్నుణ్ణి. నీలాంటి వారికి మిత్రుణ్ణి. దేవుణ్ణి కాదు. తోటి మానవుడి సుఖ దుఃఖాల్ని పట్టించుకునే ఈ మట్టి అభిరుచిని. బాధ్యతల్ని తెలియచెప్పే, విజ్ఞతల్ని కలిగించే క్రతువులో ఒక కార్యకర్తను. ఇన్నాళ్లూ కలుసుకోలేకపోవడం నా పొరపాటు. ఎన్నో పనులు ఎన్నో తిరుగడలు. ఎన్నో ఉద్యమాలు ఎన్నో నిర్బంధాలు ... ఒకోసారి ఇలాగే ఆలోచించే మావారితో కూడా 'యుగకర్తవ్యం' విషయంలో తగవు పడాల్సి వస్తుంది. 'పోరాటం నలయిక పోరాటం' సాగే నిర్మాణ విజ్ఞత సంస్థాన్ నారాయణపురం విశేషాలు మీ అమ్మగారు చెప్పే ఉంటారు. 'తెలంగాణా ప్రజల రైతాంగ పోరాట చరిత్ర'ను తెచ్చి ఇస్తాను చదువు. మీ నాన్న ఎందుకు చంపబడ్డాడో తెలుస్తుంది. మీ అమ్మ నిన్ను పట్నంలో ఎందుకు కని, దొరకు తెలియకుండా పెంచిందో తెలుస్తుంది. వారానికోసారి రాత్రి పూట వస్తాను!"

బయట కలకలం. ఏవో ప్రకటనల అలకిడి ... నన్ను ఉండమని చెప్పి బయటకు వెళ్లి వచ్చాడు యాదగిరి.

భళ్లున తలుపలు తెరిచి ఫాతిమా బయటకు వచ్చి, "క్యా బాత్ హైఁ? బేటా కహాఁ హైఁ?" కింద కూర్చున్న నన్ను చూడక ఆత్రంగా అన్నది "క్యా షోర్ హైఁ? ఫిర్ కర్ఫ్యూ హై క్యా?"

తరిగి వచ్చిన యాదగరి ఆమెను చెయ్యి పట్టుకుని సముదాయిస్తూ మంచి నీళ్లు తాగిస్తూ అన్నాడు

"ఈద్ కా చాంద్ నిక్‌లా కతే! వహీ గడ్‌బిడ్ హైఁ!"

"మేరా ఈద్ కా చాంద్ యహైన్ హైఁ!" అంటూ తల నిమిరి మెటికలు విరిచింది.

'యాదగిరి సముదాయించి లోపలికి తీసుకువెళ్తు నాకు సెలవు చెప్పాడు. నేను మెల్లగా గుడ్డలు మార్చుకుని బయటకు జారాను. త్వరగా వచ్చి తలుపేస్తూ మళ్లీ వచ్చి కలవమని హెచ్చరించి వెళ్లాడు. మర్నాటి పండుగ సంబరాన్ని చూస్తూ తూర్పు దిక్కుకు నడిచాను. వెంట ఈద్ కా చాంద్ నడుస్తూనే ఉంది. జ్ఞాపకాల్లో తడిసి తేలిక పడి తడ నెలవంక సూర్యుడితో కరచాలనం చేయడానికి నాతోపాటే తూర్పుకు పయనిస్తున్నది.

"కూలే కలలు చేసే బోధలు
పోరే ఆశలు పలికే వీథులు
కలవని పేదలు కలిపే యోధులు
కలియబడే గాథలు హైదరాబాధలు!"

■

